విస్తృతంగా తనిఖీలు

రూ.13.75 కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. తనిఖీల్లో భాగంగా.. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ రూ.13.75 కోట్ల నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ.కోటి 93 లక్షల విలువజేసే ఇతర వస్తువులు, 20,129.25 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు కమిషనర్ తెలిపారు. 171 కేసులు నమోదు చేసి, 163 మందిని అరెస్టు చేశామన్నారు. నగదు, ఇతర వస్తువులపై 348 ఫిర్యాదులు రాగా.. పరిశీలించి పరిష్కరించామన్నారు. 227 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని, 2711 లైసెన్స్ ఉన్న ఆయుధాలను డిపాజిట్ చేశారని కమిషనర్ తెలిపారు. తాజాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ 2.87 లక్షల నగదు, రూ.4.08 లక్షల విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో..

మేడ్చల్, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి ఇప్పటి వరకు 4,78,71,931 నగదును సీజ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టీ, పోలీస్ శాఖ బృందాలు రూ.3 కోట్ల 94 లక్షల నగదుతో పాటు రూ.83 లక్షల 94 వేల విలువజేసే అభరణాలు, ఇతర వస్తువులను సీజ్, 59 కేసులు నమోదు చేశారు.

4,802 లీటర్ల అక్రమ మద్యం సీజ్

అక్రమంగా రవాణా చేస్తున్న 4,802 లీటర్ల మద్యాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకుని, 312 మందిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 23 బెల్ట్ షాపులను కూడా మూసివేశారు. పోలీసు శాఖ ద్వారా 897 లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేశారని జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు.

గ్రీవెన్ కమిటీ ద్వారా ..

సీజ్ చేసిన నగదు, ఆభరణాలకు సంబంధించి సరైన రశీదులు, ఆధారాలు చూపించిన వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా తిరిగి అందజేసినట్టు కలెక్టర్ తెలిపారు.

సుందరం హోమ్
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: నం. 21, పట్టుల్లోస్ రోడ్, చెన్నై - 600002. ఫోన్: 044-2852 1181.
కార్పొరేట్ కార్యాలయం: "సుందరం టవర్స్", 46, వైట్స్ రోడ్, చెన్నై - 600014.
ఫోన్: 044-2851 5267. ఈ -మెయిల్: corporateaffairs@sundaramhome.in
వెబ్ సైట్: www.sundaramhome.in, CIN: U65922TN1999PLC042759
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ దాని యొక్క తెలంగాణ రాష్ట్రంలోని ఇంటి నెం.6-945, మొదటి అంతస్థు, లక్ష్మి తులసి రెసిడెన్సీ, వివేకానందనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500 072 వద్ద గల ప్రస్తుతమున్న కూకట్‌పల్లి శాఖ యొక్క వ్యాపార కార్యకలాపాలను 18 జులై 2024న నిలిపివేయుటకు నిర్ణయించడమైనది. ఈ శాఖ యొక్క వినియోగదారులు / డిపాజిట్‌దారులకు 19 జులై 2024 నుండి మా నూతన కార్యాలయం సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇంటి నెం. 15-21-32/46 & 47/2ఎఫ్, సర్వే నెం: 1092/ఏ & 1092సి, రెండవ అంతస్తు, ఎం స్క్వేర్స్ బిల్డింగ్, బాలాజీనగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్ 500 072 ద్వారా సేవలు అందించబడును.
ప్రదేశం: చెన్నై
తేది: 16-04-2024
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
ఆర్. వెంకటసుబ్రమణియన్, కంపెనీ సెక్రటరీ

అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలి

సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీ అవినాశ్ మహంతి, అగ్నిమాపక శాఖ అధికారులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): అగ్ని మాపకశాఖ నియమాలు పాటిస్తూ.. ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి సూచించారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు, గోడ ప్రతులను సీపీ అవినాశ్ మహంతి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 'అగ్ని భద్రతను నిర్ధారించండి-దేశాభివృద్ధికి సహకరించండి'.. అనే థీమ్‌తో ఈ సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగితే, వెంటనే 101 నంబర్‌కు సమాచారమివ్వాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఫైర్ అధికారి ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ.. ఎక్కువగా వేసవిలో కిచెన్, గోడౌన్‌లలో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అగ్ని ప్రమాదాలు, నివారణ చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, వంట గ్యాస్ వంటి వాటి వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. అందుకే దవాఖానలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, మాల్స్, కర్మాగారాలు తదితర ప్రదేశాల్లో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సెల్‌ఫోన్లు రికవరీ..

30 మంది బాధితులకు అందజేత

ఎల్బీనగర్, ఏప్రిల్ 15: చోరీకి గురైన సెల్‌ఫోన్లను రికవరీ చేసిన సరూర్‌నగర్ పోలీసులు.. వాటిని తిరిగి బాధితులకు అందజేశారు. ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి కథనం ప్రకారం.. వేర్వేరు ప్రాంతాల్లో పలువురు సెల్‌ఫోన్లు చోరీకి గురయ్యాయి. బాధితులిచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి.. సీఈఆర్ఐ యాప్, టెక్నాలజీ సహాయంతో చోరీకి గురైన సెల్‌ఫోన్‌లను రికవరీ చేశారు. రికవరీ చేసిన 30 సెల్‌ఫోన్లను సోమవారం సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, క్రైం ఎస్ఐ సునీల్ పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో..

బెయిల్ కోసం జిల్లా కోర్టుకు నిందితులు!

నాంపల్లి కోర్టులు, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్న ప్రధాన నిందితుడు ప్రణీత్ రావుతో పాటు భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావుల తరపున బెయిల్ పిటిషన్లను దాఖలు చేసేందుకు వారి న్యాయవాదులు జిల్లా కోర్టును ఆశ్రయించనున్నారు. ఈ కేసులో నమోదైన ఐటీ యాక్టులోని సెక్షన్ 70 ప్రకారం జిల్లా కోర్టులోనే బెయిల్ దాఖలు చేయాల్సి ఉంటుంది. దీంతో 14వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్లను వారి తరపున న్యాయవాదులు వాపసు తీసుకున్నారు. నలుగురి తరపున జిల్లా కోర్టులో బెయిల్ దాఖలుకు సిద్ధం చేశారు. కిందస్థాయి కోర్టులో బెయిల్ వేసుకునే అవకాశం లేకపోవడంతో సోమవారం బెయిల్ పిటిషన్లను విరమించుకున్నారు. ఈ కేసులో అధికారుల దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో బెయిల్ మంజూరు పట్ల సందిగ్ధత నెలకొంది. ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావు అరెస్టయిన నాటి నుంచి నేటి వరకు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఎలాంటి వాదనలు కింది స్థాయి కోర్టులో పూర్తికాలేదు. రాధాకిషన్‌రావు కస్టడీ తర్వాత అందరూ జిల్లా కోర్టును ఆశ్రయించే పరిస్థితి నెలకొన్నది. గురువారం జిల్లా కోర్టులో నలుగురి తరపున బెయిల్ పిటిషన్లను కోర్టులో సమర్పించనున్నారు.

నా డాలర్ల భద్రత మీదే..

మూడో వంతు షేర్ ఇస్తానంటూ..

రూ. 23.59 లక్షలు సైబర్ దోపిడీ

సిటీబ్యూరో, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): నా పేరు మిక్ బ్రౌన్.. ఐక్యరాజ్యసమితి శాంతి దళాలలో పనిచేస్తున్నాను.. ఇటీవల నన్ను అమెరికా నుంచి సిరియాకు బదిలీ చేశారు.. నా వద్ద భారీగా డాలర్లు నిల్వ ఉన్నాయి.. వీటిని కొన్ని రోజులు మీరు భద్రంగా చూసుకుంటే.. అందులో మూడో వంతు మీకు ఇస్తాను.. అంటూ ఓ మాజీ సైంటిస్టుకు ఫోన్ చేసిన సైబర్‌నేరగాళ్లు రూ. 23.59 లక్షలు దోచుకున్నారు. మీక్ బ్రౌన్ పేరుతో మాట్లాడిన మహిళ ఎవరూ .. ఆమె మాటలు నిజమా..? కాదా..? ఎందుకు నాకు ఫోన్ చేశారు.? అనే విషయాలను బాధితుడు ఆలోచించేలోపే.. రెండు రోజుల్లో మరోసారి ఫోన్‌కాల్ వచ్చింది. అయితే, ఈసారి మాత్రం ఢిల్లీ కస్టమ్స్ అధికారులమంటూ సైబర్‌నేరగాళ్లు మాట్లాడారు. మీ పేరుతో పెద్ద పార్సిల్ వచ్చింది. దీనికి కొన్ని పన్నులు చెల్లించాలి.. ఆ పార్సిల్‌లో చాలా విలువైన వస్తువులు ఉన్నట్టు తెలుస్తుంది.. మీరు పన్నులు చెల్లించకుంటే పార్సిల్ ఇక్కడే ఉంటుందంటూ బెదిరించారు. మీరు రూ.23,59,200 చెల్లించాలంటూ బాధితుడిని ఒత్తిడి చేశారు. దీంతో బాధితుడు ఆ మొత్తాన్ని సైబర్‌నేరగాళ్లు సూచించిన బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేశారు. ఆ తరువాత బాధితుడితో మాట్లాడిన ఫోన్స్ స్విచ్ఛాఫ్ అయ్యాయి. దీంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అర్ధరాత్రి బెదిరించి దొంగతనాలు..

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ రమేశ్‌గౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 15: అర్ధరాత్రి రోడ్లపై సంచరిస్తూ.. ఒంటరిగా ఉన్న వారిని బెదిరించి, డబ్బు, నగలు లాక్కుని పరారవుతున్న నిందితులను లాలాగూడ పోలీసులు అరెస్టు చేశారు. లాలాగూడ పీఎస్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రమేశ్‌గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. మల్కాజిగిరి బీజేఆర్ నగర్‌కు చెందిన మహ్మద్ తౌసిఫ్ అలియాస్ గోడా (19) కూలీ. మద్యం, గంజాయి వంటి చెడు అలవాట్లకు బానిసైన అతడు.. తన నలుగురు స్నేహితుల (మైనర్లు)తో కలిసి అర్ధరాత్రి సమయంలో రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తూ తిరుగుతుంటారు. చెడు అలవాట్లకు బానిసైన వీరు.. సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా ఉండే వాళ్లను లక్ష్యంగా చేసుకుని బెదిరించి, డబ్బు, నగలు లాక్కుని ఉడాయిస్తారు. ఈ క్రమంలో తార్నాకలోని గణేశ్ ఆలయం సమీపంలో ఉన్న బస్టాండ్‌లో శనివారం రాత్రి దమ్మాయిగూడకు చెందిన వీరేంద్రనాయుడు ఒంటరిగా నిలబడి ఉన్నాడు. తౌసిఫ్ గ్యాంగ్ బైక్‌లపై అతడి వద్దకు వచ్చి బంగారు గొలుసు, సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు లాలాగూడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. సీసీ కెమెరా పుటేజీ ఆధారంగా రెండు రోజుల్లో నిందితులను అదుపులోకి తీసుకుని, న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. వారి నుంచి బంగారు గొలుసు, సెల్‌ఫోన్, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

అతి వేగం ప్రాణం తీసింది..

దుండిగల్,ఏప్రిల్ 15: అతి వేగం ఓ విద్యార్థి ప్రాణం తీసింది. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్‌కు చెందిన న్యాయవాది అనిల్ కుమారుడు అన్నమనేని మేఘామ్స్ (20) బహదూర్ పల్లిలోని మహీంద్రా యూనివర్సిటీలో బీటెక్ (సీఎస్ఈ) ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అదే కళాశాలలో చదువుతున్న తన స్నేహితుడు అర్జున్‌తో పాటు మరో ఇద్దరు సాయిమానస్, శ్రీచరణ్ కలిసి ఆదివారం అర్ధరాత్రి బహదూర్‌పల్లి నుంచి కారులో దుండిగల్ గ్రామానికి వెళ్లారు. కారులో మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ నాగుళూర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న పూలే విగ్రహాన్ని బలంగా ఢీకొట్టారు. కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. కారులో ఉన్న మేఘామ్స్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ముగ్గురిలో ఒకరిని యశోద ఆస్పత్రికి తరలించగా, మరో ఇద్దరిని సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించినట్టు సమాచారం. సూరారంలో చికిత్స పొందుతున్న అర్జున్ పరిస్థితి విషమంగా ఉన్నదని, ప్రమాదం జరిగిన సమయంలో కారును శ్రీచరణ్ డ్రైవింగ్ చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు చేపట్టారు.

ఏటీఎంలో నగదు దోపిడీ..

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 15: సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన దుండగులు.. ఏటీఎం లోనుంచి పెద్ద మొత్తంలో నగదు దోచుకుపోయారు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని పాలమాకుల గ్రామంలో ఉన్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏటీఎంలో సీఎంఎస్ కంపెనీకి చెందిన నగేశ్ ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో రూ. 21,00,000 నింపారు. అర్ధరాత్రి ఒంటిగంట 59 నిమిషాల సమయంలో పాలమాకుల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో చోరీ జరిగినట్లు సెక్యూరిటీ కాల్‌సెంటర్ నుంచి శంషాబాద్ రూరల్ పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే ఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి చూడగా.. ఏటీఎం తలుపు పగలగొట్టి ఉండటంతో పాటు మిషన్‌లో ఉన్న డబ్బులు కూడా దోపిడీకి గురైనట్లు గుర్తించారు. సీసీ కెమెరాలు సైతం ధ్వంసం చేసి ఉన్నాయి. సాయంత్రం సమయంలో ఏటీఎంలో నగదు నిల్వ చేసిన సమయం నుంచి దోపిడీ జరిగిన సమయం వరకు ఏటీఎం లోనుంచి రూ.2,00,100 నగదు విత్‌డ్రా చేసినట్లు గుర్తించారు. దుండగులు మిగితా రూ.18,99,900 నగదును దోచుకుపోయినట్టు పోలీసులు నిర్ధారించారు. నగదుతో పాటు వి- సెట్ మోడమ్ బాక్స్ కూడా దోపిడీకి గురైనట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఇదిలా ఉండగా..ఏటీఎంలో జరిగిన దోపిడీపై స్పందించిన డీసీపీ నారాయణ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్‌రావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి, వివరాలు సేకరించారు.

ప్రైవేట్ బస్సులో మంటలు..

- ప్రయాణికుల అప్రమత్తతతో తప్పిన పెనుప్రమాదం..
- 30 మంది ప్రయాణికులు సురక్షితం...
- పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో ఘటన

కొంపల్లి చౌరస్తాలో అగ్నికి ఆహుతవుతున్న బస్సు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్15: నడుస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సును రోడ్డు పక్కన నిలిపివేసి, అందులో ఉన్న 30 మంది ప్రయాణికులను కిందకు దింపారు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి రాయ్‌పూర్‌కు ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెళ్తున్నది. మార్గమధ్యలో కొంపల్లి చౌరస్తా డెలైట్ కిచెన్ సమీపానికి చేరుకోగానే బస్సులో నుంచి కాలిన వాసన రావడంతో.. డ్రైవర్ అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కన ఆపాడు. వెంటనే అందులో ఉన్న 30 మంది ప్రయాణికులను కిందకు దింపాడు. మంటలు చెలరేగి డీజిల్ ట్యాంక్‌కు అంటుకోవడంతో ఒక్కసారిగా భారీగా శబ్దం వచ్చింది. స్థానికులు, ప్రయాణికులు సంఘటనా స్థలం నుంచి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న జీడిమెట్ల ఫైర్ స్టేషన్ సిబ్బందితో పాటు స్థానిక ట్రాఫిక్, సివిల్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు. అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు.

అప్రమత్తంగా ఉండటం వల్లే..

ఈ ప్రమాదంపై ప్రయాణికులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనకు ముందే ప్రయాణికుల సీట్ల వద్ద ఉండే ఛార్జింగ్ పాయింట్లు షార్ట్‌సర్క్యూట్‌కు గురయ్యాయని, ప్రయాణికులు వెంటనే బస్సు డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో కరెంటు సరఫరా అయ్యే మెయిన్ బాక్స్‌ను ఆఫ్ చేశాడని ప్రయాణికులు తెలిపారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండటం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ట్రావెల్స్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా బస్సు కండిషన్‌లో లేదని, అందువల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు

పార్కింగ్ చేసిన కారులో వ్యక్తి మృతి

బంజారాహిల్స్, ఏప్రిల్ 15: కాలనీలో పార్క్ చేసిన కారులో గుర్తు తెలియని ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.11లోని దావూద్ జంగ్ కాలనీలో నివాసముంటున్న సయ్యద్ జునాయిద్ ఇర్ఫాన్ వ్యాపారి. అతడి బెంజ్ కారు రిపేరుకు రావడంతో ఇంటి ఎదుట పార్క్ చేశాడు. వారం రోజులుగా ఇంటి ఎదుట పార్క్ చేసిన కారులో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి (45) కూర్చుని ఉన్నట్లు గుర్తించిన జునాయిద్ ఇర్ఫాన్ అక్కడికి వెళ్లి చూశాడు. కారులో కూర్చున్న వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి, అంబులెన్స్ పిలిపించాడు. అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది అతడిని పరీక్షించి, మృతి చెందినట్లు తెలిపారు. తన ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన కారులో గుర్తు తెలియని వ్యక్తి చనిపోయాడంటూ ఇర్ఫాన్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

లాడ్జిలో పేకాట.. 11 మంది అరెస్టు

మన్సూరాబాద్, ఏప్రిల్ 15: లాడ్జిలో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న పదకొండు మందిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 37,290 నగదు, 13 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. సరూర్‌నగర్‌లోని పీ అండ్ టీ కాలనీకి చెందిన గుడిపల్లి రాకేశ్ ఎలక్ట్రిషియన్. కొంత కాలం తన ఇంటి వద్దనే పేకాట అడ్డాను నిర్వహించి, ప్రతి ఆటకు రూ.500 వసూలు చేశాడు. అతడిపై స్థానికులకు అనుమానం రావడంతో పేకాట అడ్డాను కామినేని చౌరస్తా సమీపంలోని మారుతి రెసిడెన్సీ హోటల్‌కు మార్చాడు. రాకేశ్ నిర్వహిస్తున్న గేమింగ్‌పై ఆదివారం రాత్రి ఎల్బీనగర్ పోలీసులు దాడిచేసి నిర్వాహకుడు రాకేశ్‌తో పాటు అరుణ్‌రాజ్, సాయితేజా రెడ్డి, సాయిరెడ్డి, శ్రావణ్‌కుమార్, షేక్ జలీ ల్, మేకల శంకర్, చెల్మ శివకుమార్, రాఘవేందర్, అనిల్‌తో పాటు మరో వ్యక్తిని అరెస్టు చేశారు.

భర్త వేధింపులతో..

జవహర్‌నగర్, ఏప్రిల్ 15: భర్త వేధింపులు భరించలేక భార్య బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని శివాజీనగర్‌కాలనీలో తరుణ్, అతడి భార్య ప్రణీత, కుమార్తె మితాన్వితో కలిసి నివాసముంటున్నారు. భర్త క్యాబ్ డ్రైవర్‌గా, భార్య ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కొంత కాలంగా తరుణ్ భార్యపై అనుమానం పెంచుకుని వేధింపులకు గురి చేస్తున్నాడు. దీంతో శుక్రవారం భార్య అదే కాలనీలో ఉంటున్న తల్లి ఇంటికి వెళ్లిపోయింది. సోమవారం తిరిగి ఇంటికి వచ్చిన ఆమె.. భర్త వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్విమ్మింగ్ పూల్‌లో మునిగి బాలుడి మృతి

కార్తికేయ(ఫైల్)

అమీర్‌పేట, ఏప్రిల్ 15: క్రికెట్ బాల్ కోసం మూసేసి వున్న స్విమ్మింగ్ పూల్‌లోకి వెళ్లిన 12 ఏళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం సనత్‌నగర్ పీఎస్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పురేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. సనత్‌నగర్‌లోని సుభాష్‌నగర్ సంతోషి మాత దేవాలయం సమీపంలో నివాసముండే సింగారపు శ్రీనివాస్, మహేశ్వరి దంపతుల కుమారుడు కార్తికేయ (12) 5వ తరగతి చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం నలుగురు స్నేహితులతో కలిసి సనత్‌నగర్ వెల్ఫేర్ సెంటర్‌లో క్రికెట్ ఆడుకునేందుకు వెళ్లాడు. వీరి బాల్ పగిలిపోయింది. అక్కడే ఉన్న మైదానం ఆవరణలోనే స్విమ్మింగ్ పూల్ మూసి ఉంది. ఈ స్విమ్మింగ్ పూల్‌లో బాల్స్ దొరుకుతాయనే ఆలోచనతో కార్తికేయ పూల్ ప్రహరీ దగ్గర ఉన్న చెట్టుపైకి ఎక్కి లోనికి వెళ్లాడు. అతడు ఎంతకూ బయటకు రాలేదు. ఆందోళన చెందిన స్నేహితులు.. ఇంటికి వెళ్లి కార్తికేయ సోదరికి విషయం చెప్పారు. వారు వచ్చి చూడగా.. అప్పటికే నీటిలో మునిగి ఉన్న స్థితిలో కనిపించాడు. కుటుంబ సభ్యులు బాలుడిని ఆస్పత్రికి తరలించగా.. మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL
★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

OLD AGE HOME
★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS
★మహదేవ టూర్స్: చార్‌దామ్ యాత్ర 26 మే, జోదామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ + నవదేవి యాత్ర 2 జులై, అమరనాథ్ + వైష్ణవి 7 జులై, ముక్తినాథ్ యాత్ర 11 జూన్ @ 9908844377. NT-311980
★29/4, 5/5 రామేశ్వరం, అరుణాచలం 22 యా॥ *18/5, 8 జ్యోతి, 4 ద్వారకలు, సముద్రంలో శివ లింగాలు. *26/6 చార్‌ధామ్ బధ్రీ, కేదార్ 14రో॥ *7/9 కాశి, నేపాల్, ముక్తినాథ్ *25/1/2025 గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు 9848486847 NT-327893

PLOT FOR SALE

★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994
★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320
★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గర